జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 14 | మే | 2025 ♦ పేజీలు : 3

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 13, ప్రజాజ్యోతి :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు , జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన

మిగతా 2 లో...







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి):** సింగరేణిలో కొంతమంది వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడి.. బదిలీలు, మెడికల్ బోర్డు, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వసూళ్లకు పాల్పడుతున్న ముఠా డొంక కదులుతోంది. వారం రోజుల క్రితం ఓ సింగరేణి ఉద్యోగిపై ఏసీబీ దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుండి ఈ పైర వికారుల ముఠా కు సంబంధించి ప్రజాజ్యోతి పరిశీలనాత్మక కథనాలను ప్రచురిస్తోంది. కొంతమంది అనుమానాస్పద వ్యక్తుల పేర్లను జోడించి "కటకటాల్లోకి మరికొందరు"అనే శీర్షికతో ప్రత్యేక కథనాన్ని అందించింది. దీంతో దృష్టి సారించిన సంస్థ విజిలెన్స్ విభాగం పలువురు ఉద్యోగులను అదుపులో తీసుకొని విచారిస్తోంది. అందులో సెంట్రల్ వర్క్ షాప్ కు

మిగతా 2 లో...

## ప్రజాజ్యోతి కథనాలతో...
# డొంక కదులుతోంది..

- సింగరేణిలో ప్రకంపనలు సృష్టిస్తున్న ప్రజాజ్యోతి కథనాలు..
- ప్రజాజ్యోతి కథనాల ఆధారంగా కొందరిపై దృష్టి సారించిన విజిలెన్స్
- అదుపులో సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ హాస్పిటల్ వార్డ్ బాయ్
- 20 లక్షల లావాదేవీలతో ఐఆర్ వింగ్ నుండి ఓ అధికారి..?
- ముఠామేస్త్రితో నేరుగా సంబంధాలున్నట్టు నిర్ధారణ
- విజిలెన్స్ విచారణలో నిబ్బరపోయే నిజాలు
- ప్రజాజ్యోతి బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్న సింగరేణియులు



# నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం
## ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క

**టేకులపల్లి, మే 13, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు గొప్ప వరం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న 33/11కె.వి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కల్టెర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్లతో జిల్లా పోడు భూముల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీ నిరుద్యోగ యువతి యువకులకు వారి స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం ప్రారంభిస్తున్నామని ప్రస్తుతం ఈ పథకం పై బ్యాంక్ క్రెడిట్ స్కోరింగ్పై అనేక

మిగతా 2 లో...

# గూడుపోయి.. గోడుమిగిలింది

- **ఇందిరమ్మ ఇల్లు వచ్చిందంటూ నిలువ నీడ లేకుండా చేశారు**
- **న్యాయం చేయలంటూ మహిళ ఆవేదన**



**మూలకలపల్లి, మే 13, ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని హడాహుడిగా ముగ్గుపోయాలంటూ ఉన్న ఇంటిని పీకించిన అధికారులు తీరా ఇల్లు తొలగించాక నీవు లబ్దిదారుల లిస్టు లో లేవు నీకు ఇల్లు రాలేదంటూ అధికారులు ప్లేటు పిరాయించడంతో ఆ కుటుంబం ప్రస్తుతం నిలువ నీడ లేకుండా దిక్కుతోచని స్థితిలో ఉంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతాయిగూడెం పంచాయతీ నల్లముడి గ్రామానికి చెందిన లావుడ్యా సాలెమ్మ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ లో వారు సైతం సాలెమ్మ కు ఇందిరమ్మ పథకానికి అర్హుల జాబితాలో

మిగతా 2 లో...

# ఇల్లందు ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ సీ& ఎండి, డైరెక్టర్లు

**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వారితో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ & ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి , పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్ వి. సూర్యనారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా వారు కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. తరువాత, జీఎం కార్యాలయములో అన్నివిభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి, నూతన జెకే కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న



పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి . కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు

మిగతా 2 లో...

# పేదల కష్టాలు గుర్తించిన జననేత ఆళ్ల గురుప్రసాదరావు

- నేటి తరానికి గురుప్రసాదరావు ఆదర్శం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, మే 13, ప్రజాజ్యోతి:** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా ఆళ్ల గురుప్రసాదరావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్థ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో లాయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకులు వై. ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ ఎనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదలకు న్యాయ సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మిరియాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఆడుసుమల్లి సాయిబాబా, కందుల భాస్కర్, కె జమలయ్య, యూసుఫ్, పద్మజ, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీం ఖాన్, నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, తూము చౌదరి, దయానంద్, మద్దెల శివకుమార్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, కుటుంబ సభ్యులు కుమార్తె అరుణ, పి రాధాక్రిష్ణ మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- బాధితులు న్యాయం చేయాలని డిప్యూటీ సీఎంకు వినతి



**టేకులపల్లి, మే 13, ప్రజాజ్యోతి :** కోయగూడెం ఓసీ 2, ఫిట్ 3 భూ నిర్వాసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లి మండల పర్యటనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వచ్చిన సందర్భంగా నిర్వాసితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘించి బొగ్గు గనుల కోసం భూసేకరణ చేశారని ఆయన విమర్శించారు. న్యాయం కోసం గిరిజనులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురించింది న్నారు. గౌరవ హైకోర్టును ఆశ్రయించిన గిరిజనులకు హైకోర్టు అండగా నిలిచిందని, అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ భూముల పై గిరిజనులకు హక్కులు ఉన్నాయని వారికి పునరావాసం కల్పించాలని, భూమి కోల్పోయిన నిర్వాసితులకు భూములు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు. కానీ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధికారులు హైకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తూ నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందనశాఖ మంత్రి భట్టి విక్రమార్క చొరవ చేసి కోయగూడెం ఓసీ 2 భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు, పూనెం స్వామి, దొడ్డ సంపత్, కోటేశ్వరరావు, చీమల క్రిష్ణ,బోడ క్రిష్ణ, బానోత్ లక్ష్మణ్, పూనెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9.3 కేజీల గంజాయి పట్టివేత..

- రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- ముగ్గురి అరెస్ట్



**భద్రాచలం, మే 13 (ప్రజాజ్యోతి) :** ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ , హోండా యునికార్న్ వాహనాల్లో ఆంధ్రప్రదేశ్ కి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మంగళవారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ద్విచక్ర వాహనాలు (బజాజ్ పల్సర్ మరియు హోండా యునికార్న్) మరియు ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. గంజాయి తూకం వేయగా 9.3 కేజీలు ఉన్నట్లు దాని విలువ 4.65 లక్షలుగా నిర్ధారించారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , మే 13(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# బైకు అదుపుతప్పి యువకుడి మృతి



**టేకులపల్లి, మే13, ప్రజాజ్యోతి :** మండలంలోని ఏ కాలనీ తండాకి చెందిన భూక్యా లక్ష్మణ్ మే 7వ తేదీన బైకు అదుపుతప్పి పశువుని గుద్దడం వలన తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూక్యా లక్ష్మణ్ తండ్రి పేరు బద్యి, 35 సంవత్స రాలు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా బోడు సబ్ స్టేషన్ నందు పనిచేస్తున్నాడు అని వారు తెలిపారు. ఈ నెల 7వ తేదీ డ్యూటీ నిమిత్తం బోడు నుండి తన బైక్ (టీఎస్ 28 కె 8849) పై టేకులపల్లి వస్తుండగా మధ్యాహ్నం 03:10 గంటల సమయంలో తుమ్మల చేలక గ్రామం దగ్గరలో వ్యవసాయ గిత్తలు అకస్మాత్తుగా రోడ్డు పైకి రావడంతో వాటిని తప్పించబోయి బైకు అదుపు తప్పి, రోడ్డుపై పడిపోగా భూక్యా లక్ష్మణ్ కు తలకు బలమైన గాయమైంది. గాయం కావడంతో అతనిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కొరకు కిమ్స్ హాస్పిటల్ నందు వైద్యం చేయిస్తుండగా మంగళవారం ఉదయం 10 గంటలకు మరణించాడు అని వైద్యులు తెలిపారు. లక్ష్మణ్ కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి లక్ష్మణ్ తండ్రి అయిన భూక్యా భధ్యి ఫిర్యాదు మేరకు టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సి ఎస్ ఆర్

- నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలి




**కొత్తగూడెం సింగరేణి, మే 13, ప్రజాజ్యోతి :** సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ & సిఎస్ఆర్ ఛాంబర్ లో కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ లలో పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి&ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా మంగళవారం ఏడుగురుకి(7) (టికే ఎస్ డానియల్, జిడి.నీహారిక, కే.భార్గవి, సిహెచ్.స్వాతి, ఎస్.ఓం సాయి కుమార్, బి.శరత్ కుమార్, ఐ.రామ కృష్ణ) నియామక పత్రాలు అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి&ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లు , ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, గుర్తింపు సంఘం (ఏఐటిజయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ లు శ్యామ్ కిరణ్, జూనియర్ ఆసిస్టంట్ లు సాయి స్వప్నిల్, మౌనిక, సింధు శ్రీ పాల్గొన్నారు.